

ఈజీఎస్ పనుల నివేదికను పరిశీలిస్తున్న శ్రద్ధాశుక్లా, శ్రీనివాస్‌కుమార్

## ఉపాధి కూలీల హాజరు శాతాన్ని పెంచాలి

### డీఆర్‌డీవో శ్రీనివాస్‌కుమార్

దామెర, నవంబర్ 3 : గ్రామాల్లో ఉపాధి పనుల్లో కూలీల హాజరుశాతాన్ని మరింత పెంచాలని డీఆర్‌డీవో శ్రీనివాస్‌కుమార్ అన్నారు. శుక్రవారం దామెర మండల పరిషత్ కార్యాలయం వద్ద మూడో విడుత సామాజిక తనిఖీ ప్రజావేదిక సభ నిర్వహించారు. ఈ సభకు ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా హాజరు కాగా, డీఆర్‌డీవో పాల్గొని మండలంలోని గ్రామాల్లో జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ బృందం సభ్యులు సమర్పించిన వివరాలను పరిశీలించారు. అనంతరం సీతారాం పురం, ఊరుగొండ గ్రామ పంచాయతీల్లో జరిగిన పొరపాట్లను గుర్తించి రూ.1273 జరిమానా విధించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో మాట్లాడుతూ మండలంలో రూ.2.39కోట్ల పనులు జరిగాయని తెలిపారు. ప్రతి పనిపై క్యూసి అందించిన నివేదక ప్రకారం బిల్లులు చెల్లించినట్లు తెలిపారు. చిన్న గ్రామాల్లో 25 మంది, పెద్ద గ్రామాల్లో 50 మందికి తక్కువ కాకుండా కూలీలు పనులకు హాజరయ్యేలా ఈజీఎస్ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు డీఆర్‌డీవో శ్రీనివాసరావు, అంబుడ్స్‌మన్ నాగరాజు, విజిలెన్స్ అధికారి నర్సింహారెడ్డి, ఎస్‌టీఎం వేణు, ఎంపీడీవో కాసర్ల రవీందర్, ఎంపీవో రంగాచారి, పీఆర్‌ఏఈ లత, ఏపీఎం ఝాన్సీ, ఏపీవో శారద, డీఆర్‌పీలు, ఎస్సార్పీలు, వీఏస్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్‌ఏలు పాల్గొన్నారు.



డీపీవో నుంచి సర్టిఫికెట్‌ను అందుకుంటున్న పంచాయతీ కార్యదర్శి

## పెంచికలపేటకు ఐఎస్‌వో సర్టిఫికెట్

ఆత్మకూరు, నవంబర్ 3 : ఈ-పంచాయతీ విధానం ద్వారా ఆన్‌లైన్ సేవలు అందిస్తున్నందుకు గాను మండలంలోని పెంచికలపేట గ్రామ పంచాయితీకి ఐఎస్‌వో సర్టిఫికెట్ 9001-2015 లభించింది. ఈ సర్టిఫికెట్‌ను జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ నుంచి పంచాయతీ కార్యదర్శి పోలీస్ మోహన్‌రావు అందుకున్నారు. హైదరాబాద్‌లోని హైమా కన్సల్టెంట్స్‌కు ఐఎస్‌వో సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేయడంతో ఆ సంస్థ కన్సల్టెంట్ శివయ్య గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, రికార్డులను పరిశీలించారు. పంచాయతీ కార్యాలయం నుంచి ఆన్‌లైన్‌లో మరణ, జనన, వివాహ ధ్రువీకరణ పత్రాలు, అకౌంటింగ్, ఇంటి నిర్మాణ అనుమతులు, ట్రేడ్ లైసెన్స్‌లు ఇవ్వడం, కార్యాలయ నిర్వహణ విధానం, చెత్త సేకరణ, సేంద్రీయ ఎరువు తయారీ, పల్లె ప్రకృతి వనం, అన్ని వసతులతో కూడిన జీపీ భవనం వంటి అంశాలన్నీ ఐఎస్‌వో సర్టిఫికెట్ రావడానికి దోహదం చేశాయి. కార్యక్రమంలో ఎంపీవో చేతన్‌కుమార్‌రెడ్డి, కన్సల్టెంట్ శివయ్య తదితరులు పాల్గొన్నారు.



పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న వైద్యాధికారి రమేశ్

## మనుగొండలో ఉచిత పశువైద్య శిబిరం

గీసుగొండ, నవంబర్ 3 : మండలంలోని మనుగొండ గ్రామంలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ రమేశ్ ఆధ్వర్యంలో 70 పాడి పశువులకు గర్భకోశ పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పశువులను రైతులు కాపాడుకోవాలని సూచించారు. పశువులకు సమస్య వస్తే వెంటనే తమను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో కొమ్మాల వైద్యాధికారి శ్రీనివాస్, సర్పంచ్ నమిండ్ల రమారాజు పాల్గొన్నారు.



ఆత్మకూరు : ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరుతున్న కామారం గ్రామస్తులు



గీసుగొండ : ఎమ్మార్పీఎస్ నాయకుడు రాంబాబును ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ యువకులు

ఆత్మకూరు, నవంబర్ 3 : కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం కామారం గ్రామానికి చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన యువకులు బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వంగాల భగవాన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. పార్టీలో చేరిన వారిలో శానబోయిన రాజు, రాకేశ్, చంటి, మాదాసి వినయ్, ఎలగొండ చందు, పెరుమాండ్ల వంశీ, ఎలగొండ పరమేశ్, పెరుమాండ్ల రితీశ్, వర్మ, తెట్టె కరుణాకర్, ఎం రాజిరెడ్డి, కాసర్ల అనిల్ ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కంది కిషన్‌రెడ్డి, తోట కుమారస్వామి, తోట చంద్రశేఖర్, మాదిరెడ్డి ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

**గీసుగొండ మండలంలో..**

గీసుగొండ : ప్రభుత్వ సంక్షేమ పథకాలు మెచ్చి చాలా మంది బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని మరియపురం గ్రామానికి చెందిన కౌడగాని బాలరాజు, తుమ్మ రాజిరెడ్డి, తుమ్మ భాస్కర్‌రెడ్డితో పాటు మనుగొండ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు మాదాసి రాంబాబు, కాయిత అశోక్ తదితరులు ఎమ్మెల్యే చల్లా నివాసంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే చల్లా కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో దళితులకు న్యాయం చేస్తుంది సీఎం కేసీఆరే అని అన్నారు. దళిత బంధు పథకాన్ని తీసుకొచ్చి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధే లక్ష్యంగా పాలన కొనసాగుతోందన్నారు. పని చేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, మండల అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్, నాయకులు జక్కు మురళి, కొమ్ముల కిశోర్ కుమార్, రడం భరత్ పాల్గొన్నారు.

## 'చల్లా'ను భారీ మెజార్టీతో గెలిపించాలి



పరకాల : సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ సంపత్‌కుమార్

పరకాల, నవంబర్ 3 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డికి భారీ మెజార్టీ వచ్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఒకటో వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్ అన్నారు. వార్డు పరిధిలోని ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ ఇన్‌చార్జిలు, ముఖ్య కార్యకర్తలు వార్డు పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి, ఓటర్లను కలిసి రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. అంతేకాకుండా సంక్షేమ పథకాల లబ్ధిదారులను కలిసి, వారికి కలిగిన లబ్ధిని మరోసారి గుర్తు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రచారంలో వార్డులోని బూత్‌ల ఇన్‌చార్జిలు, కార్యకర్తలే క్రియాశీలకమన్నారు. కార్యక్రమంలో ఒంటేరు శరత్‌బాబు, మంద సురేవ్, బొచ్చు సుగుణాకర్, మంద నరేశ్, ఒంటేరు ప్రణీత్, మంద ఆనంద్, బొచ్చు విల్సన్, బొచ్చు అంజి, ఒంటేరు అనిల్, ఒంటేరు రమేశ్, ఒంటేరు రజిత, ఒంటేరు సాగర్ పాల్గొన్నారు.

**కంఠాత్మకూరులో..**

నడికూడ : మండలంలోని కంఠాత్మకూరులో గ్రామ పార్టీ ఇన్‌చార్జి గోల్కొండ సదానందం ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు, బూత్ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీకి ఓటమి తప్పదు

- చల్లా ధర్మారెడ్డికే మాదిగల మద్దతు
- మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యదర్శి మెట్టుపెల్లి కొమురయ్య



సమావేశంలో మాట్లాడుతున్న కొమురయ్య

సంగెం, నవంబర్ 3 : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు ఓటమి తప్పదని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యదర్శి మెట్టుపెల్లి కొమురయ్య అన్నారు. సంగెం మండల కేంద్రంలో శుక్రవారం మాదిగ హక్కుల దండోరా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి, మాటమార్చి నాన్చడం సిగ్గుచేటన్నారు. సీఎం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేస్తే బీజేపీ మాత్రం మాదిగలను చిన్నచూపు చూసిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పరకాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డికి తాము మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ గెలుపు కోసం ఊరూరా ప్రచారం చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల ఆంజనేయులు, మండల కన్వీనర్ మెట్టుపల్లి సునీల్, మాంకాల మొగిలి పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

సంగెం, నవంబర్ 3 : మండలంలోని పలు గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై శుక్రవారం పోలీసులు దాడులు చేశారు. మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన చిలకలపల్లి రవి వద్ద 10లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని, 600 లీటర్ల బెల్లం పానకాన్ని పారబోసినట్లు ఎస్సై ఎం భరత్ తెలిపారు. రవిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

**మద్యం బాటిళ్లు స్వాధీనం..**

దామెర : ఊరుగొండలోని బెల్ట్‌షాపులపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం దాడులు చేశారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఏ మధుసూదన్, ఇన్‌స్పెక్టర్ పీ రమేశ్, ఎస్సై లవకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ పోలీసులు గ్రామానికి చెందిన చెమ్మల రాజేందర్, గొంది జయపాల్‌రెడ్డి ఇండ్లల్లో నిల్వ చేసిన రూ.4730 విలువైన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం దామెర పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపారు.



చర్లపల్లిలో పాఠశాలను పరిశీలిస్తున్న ఏసీపీ కిశోర్‌కుమార్

## చర్లపల్లి స్కూల్‌లో ఏసీపీ పరిశీలన

నడికూడ, నవంబర్ 3: మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలను ఏసీపీ కిశోర్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ బూత్‌లో సరైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలోని విద్యార్థులతో ముచ్చటించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో జరిగి అభివృద్ధి, సౌకర్యాలు, తరగతి గదులను చూసి సంతోషం వ్యక్తం చేశారు. హెచ్‌ఎం అచ్చ సుదర్శన్ పాల్గొన్నారు. అలాగే, పాఠశాలలో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరీక్షించేందుకు ఎస్ఈఏఎస్ ఆధ్వర్యంలో మూడో తరగతి విద్యార్థులకు పరీక్ష నిర్వహించగా బ్లాక్ లెవెల్ కోఆర్డినేటర్ (బీఎల్‌సీ) హన్మంతరావు సందర్శించారు. కార్యక్రమంలో పోలంపల్లి విజేందర్ పాల్గొన్నారు.

**పసరగొండలో కళాజాతా**

దామెర : మండలంలోని పసరగొండలో శుక్రవారం రాత్రి జాగృతి కళాబృందం కళాప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏసీపీ కిశోర్‌కుమార్ పాల్గొని అవగాహన కల్పించారు. రూరల్ సీఐ మల్లేశ్‌యాదవ్, ఎస్సై ముత్యం రాజేందర్, సర్పంచ్ మేడిపల్లి సాంబయ్య పాల్గొన్నారు.